- నేడు రాజ్‌భవన్‌లకు రైతుల మార్చ్
- 'ప్రిడేటర్' డీల్‌పై వెనక్కి తగ్గని కేంద్రం
- ఐరిష్ రచయితకు బుకర్ ప్రైజ్
- ఇంజనీరింగ్ సీట్ల పరిమితి ఎత్తివేత!
- గుజరాత్‌లో దళిత మహిళా హత్య

-లోపలి పేజీలో..



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA





మంగళవారం TUESDAY 28.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16+4+16/12 Pages: 16 +4+16/12 | సంపుటి (Volume): 13 || సంచిక (Issue): 173 || వెల (Price) రూ.6.50 | పాడ్యమి

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


మంగళవారం, సూర్యోదయం: 6-28, సూర్యాస్తమయం: 5-40. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ ఋతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి పగలు 2-05 వరకు. నక్షత్రం: రోహిణి పగలు 1-31 వరకు. వర్జ్యం: రాత్రి 7-14 నుంచి రాత్రి 8-52 వరకు. రాహుకాలం: పగలు 2-51 నుంచి సాయంత్రం 4-14 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-42 నుంచి ఉదయం 9-27 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-46 నుంచి రాత్రి 11-38 వరకు. అమృతకాలం: ఉదయం 10-20 నుంచి ఉదయం 11-55 వరకు.




కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రోడ్‌షోలో ఇసుకవేస్తే రాలనంతగా జనం

# రాబందు కాంగ్రెస్‌ను తరిమికొట్టండి

## రైతు బంధువు కేసీఆర్‌ను ఆదరించండి: కేటీఆర్

*24 గంటలు పోయి 3 గంటల కరెంటిచ్చే మార్పు కావాల్నా?*

*నిండిన చెరువు పోయి ఎండిన చెరువు వచ్చే మార్పు కావాల్నా?*

*రైతుబంధును ఎత్తగొట్టే మార్పు కావాల్నా?*

*ఎమ్మెల్యే కోసం హైదరాబాద్‌కు పోయే మార్పు కావాల్నా?*

*ఇదేనా కాంగ్రెస్ నేతలు రావాలంటున్న మార్పు?*

*ఢిల్లీవోడు ఉస్కో అంటే ఇక్కడోళ్లు ఉస్కో అని, పిస్కో అంటే పిస్కో అంటరు. ప్రతి దానికి ఢిల్లీవోని పర్మిషన్ అడుగుతరు. తుమ్మేతందుకు కూడా పర్మిషన్ అడుగుతరు. మన తెలంగాణల మనోడు ఉండాలే గానీ, మంది చేతిల పెడితే మళ్లా 55 ఏండ్లు తన్నించుకున్నట్టే.*

*-మంత్రి కేటీఆర్*

- రైతుబంధు రాకుండా కాంగ్రెస్ పార్టీ కుట్ర
- నోటికాడి ముద్దను గుంజుకొని పోయింద్రు
- డబ్బాల ఓట్లు పడకముందే ఇంత దారుణమా?
- ఇగ ఆ పార్టీకి ఓటేస్తే రైతు జీవితం ఆగమే
- కరెంట్ కాటగలుస్తది..రాష్ట్రం అంధకారమైతది
- దేశానికి బువ్వ పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం

**కాంగ్రెస్‌ది భస్మాసుర హస్తం నెత్తిన పెట్టుకుంటే మాడిపోతాం**

**7 నియోజకవర్గాల్లో జరిగిన రోడ్‌షోల్లో మంత్రి కేటీఆర్**

(నమస్తే తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్)

రైతుబంధు ఆపిన రాబందు కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని, రైతుబంధువు కేసీఆర్‌ను ఆదరించాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కోరారు. రైతులకు రైతుబంధు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైతే, ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ లేఖ రాసి రైతల నోట్లో మట్టికొట్టిందని మండిపడ్డారు. 'దౌర్భాగ్యపు దుష్ట పార్టీకి చెందిన అవినీతి నాయకుడు, కాంగ్రెసోడు రేవంత్ రెడ్డి మళ్లోసారి దుర్మార్గపు పనిచేసిండు. రైతుబంధు › 7వ పేజీలో

# రైతుబంధుపై కాంగ్రెస్ డ్రామా

## ఆపాలని అక్టోబర్ 23న, నవంబర్ 25న ఈసీకి లేఖలు

## ప్రజలకన్నీ తెలుసు.. కాంగ్రెస్‌కు గుణపాఠం ఖాయం



తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో కే కేశవరావు

**అన్నదాతల నోటికాడి ముద్దను లాక్కుంటారా?**

**కర్ణాటకలో గెలవగానే సంక్షేమ పథకాల్లో కోత**

**పెట్టుబడి సాయం బంద్.. స్కాలర్‌షిప్ కట్**

**2 లక్షల ఉద్యోగాలిస్తామన్న రాహుల్ హామీ వట్టిదే**

**దమ్ముంటే బెంగళూరులో నిరుద్యోగులతో భేటీ కావాలి**

**తెలంగాణ ఆత్మగౌరవంపై జాతీయపార్టీల దాడి**

**వ్యవసాయం దండగన్న నేతకు వారసుడు రేవంత్**


**సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ పక్కా.. 6న రైతుబంధు ఇస్తాం**

**మీడియా సమావేశంలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు**

"ఎలుకతోలు తెచ్చి ఏడాది ఉతికినా నలుపు నలుపే కానీ తెలుపు కాదు.. ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తనబుద్ధిని చాటుకుంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీలం తుఫాన్ వస్తే.. గుంటూరు, కృష్ణా జిల్లాలకు డబ్బులు ఇచ్చి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. అప్పటి ముఖ్యమంత్రి చాంబర్ ముందు ధర్నా చేస్తే మా కాళ్లను తొక్కుకుంటూ వెళ్లాడు. కానీ రైతులపై మాత్రం కనికరం చూపలేదు.

-మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): రైతుబంధుపై కాంగ్రెస్‌వి అన్నీ డ్రామాలేనని మంత్రి తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ రైతుల నోటికాడి బుక్కను ఎత్తగొట్టిన కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమలన్నీ ప్రజలకు తెలుసని, ఈ నెల 30న ఓటుతో గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని, కాంగ్రెస్ హస్తాన్ని అడ్డుపెట్టి రైతుబంధును ఆపలేరని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంత్రి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్ రావ్ ఠాక్రే అక్టోబర్ 23న కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిశారని, యాసంగికి రైతుబంధు ఇవ్వకుండా అడ్డుకోవాలని దరఖాస్తు చేశారని చెప్పారు. ఈ విషయాన్ని ఢిల్లీలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్, పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని తాము కలిసి రైతుబంధు కొత్త పథకం కాదని, ఇప్పటికే 11 సార్లు రైతుబంధు వేశామని వివరించినట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిందని తెలిపారు. వెంటనే ఎన్నికల సంఘం బీఆర్‌ఎస్‌కు కొమ్ముగాస్తున్నదని, 4 రోజుల ముందు రైతుబంధు ఎట్లా ఇస్తారని, బీజేపీ, బీఆర్‌ఎస్, ఎలక్షన్ కమిషన్ కుమ్మక్కయ్యాయని రేవంత్‌రెడ్డి ఆరోపించారని గుర్తుచేశారు. నిజంగా రైతులమీద ప్రేమే ఉంటే రైతుబంధును రేవంత్‌రెడ్డి ఆహ్వానించేవారని, కానీ ఎందుకు అనుమతిస్తారని బ్లాక్‌మెయిల్ చేసే › 5వ పేజీలో



# ప్రచారానికి నేటితో తెర › 11


- గజ్వేల్‌లో ముగించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్
- సాయంత్రం 5 గంటల వరకే ఎన్నికల ప్రచారం
- 13 నియోజక వర్గాల్లో గంట ముందే ముగింపు
- ఓటర్ల ప్రశాంతతకు భంగం కలిగించొద్దు: సీఈవో



# కాంగ్రెస్ కట్టలు బట్టబయలు

- పలుచోట్ల సోదాల్లో భారీగా బయటపడుతున్న నగదు
- ఖమ్మంలో 'పొంగులేటి' డబ్బు మూడుకోట్లు పట్టివేత! › 8
- కాంగ్రెస్ అభ్యర్థి కుటుంబీకులదిగా అధికారుల నిర్ధారణ

**రామగుండంలో రెండుచోట్ల 2.68 కోట్లు స్వాధీనం**



# అమెరికా వెళ్లే విద్యార్థులకు కొత్త రూల్స్

**వీసా నిబంధనల్లో మార్పులు**

**సోమవారం నుంచే అమల్లోకి**

**అమెరికా కాన్సులేట్ వెల్లడి**

› 11